# ఇంటర్ పరీక్ష ఫీజు తేది గడువు పెంపు

**: జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్**



వికారాబాద్ ప్రతినిధి, మే07(ప్రజా జ్యోతి): ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 8వ తేదీ వరకు వెయ్యి రూపాయల అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు ను సంబంధిత కళాశాలలలో చెల్లించ వచ్చునని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. విద్యార్థులు వారి తల్లి దండ్రులు, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళు విద్యార్థులు పరీక్ష ఫీజు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిని పరీక్షలు వ్రాసే విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని పరీక్షలఫీజు చెల్లించాలన్నారు.


తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

గురువారం 08-05-2025 పేజీ :-20


# కోట్లాదిమంది దళిత, గిరిజన,బహుజనుల ధైర్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**- జిల్లా కేంద్రంలో స్పీకర్ చేతుల మీదుగా ఘనంగా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ**




వికారాబాద్ ప్రతినిధి, మే 07(ప్రజా జ్యోతి): దేశంలోని కోట్లాది మంది దళిత, గిరిజన, బహుజనులు తలెత్తుకుని బ్రతుకుతున్నారంటే ఆ ధైర్యం పేరే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎనికేపల్లి కూడలిలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య లతో కలిసి భారత రత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 12 అడుగుల భారీ విగ్రహాన్ని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....అంబేద్కర్ ఒక చరిత్ర కాదు నేటి వాస్తవానికి ప్రతీక అన్నారు. విద్యా, ఉద్యోగాలు దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబేద్కర్ అన్నారు. వికారాబాద్ పట్టణ ముఖద్వారం ఎన్నేపల్లి చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మన వికారాబాద్ కు ఒక గౌరవం లభించిందని ఆయన పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయ, సామాజిక రంగాలలో తమ వాటాను పొందుతూ, ప్రజాప్రతినిధులు అవుతున్నామంటే అంటే దానికి కారణం అంబేద్కర్ అని పేర్కొన్నారు. తాను పడిన కష్టాలు, తాను అనుభవించిన బాధలను భవిష్యత్తులో తన జాతి పడకూడదని అంబేద్కర్ రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రాన్ని మనకు ఇచ్చారని స్పీకర్

మిగతా 13లో



# బాబాసాహెబ్ ఆశయాలు కొనసాగించడమే ఆ మహనీయునికి ఇచ్చే ఘనమైన నివాళి

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ ప్రతినిధి, మే 07(ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవము కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ కాంస్య విగ్రహ మహోత్సవ కార్యక్రమం అనేది పార్టీలకతీతమైన కార్యక్రమం కాబట్టి.. ఇక్కడున్న వారందరం రాజకీయాలు కాకుండా అంబేద్కర్ ఆలోచన విధానాలను మరియు ఆశయాలను ప్రజలకు తెలియజేసే విధంగా మాట్లాడాలని కోరారు. ఇప్పటికీ మనదేశంలో అన్ని రకాల వివక్షలు మొత్తం నిర్మూలించబడలేదు కేవలం తగ్గాయన్నారు. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ తన జీవితాంతం కృషి చేశారు, మనం ఆ బాబాసాహెబ్ ఆశయాలు కొనసాగించడమే ఆ మహనీయునికి ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

జేడు, మే 07, (క్రైమ్ మిర్రర్ న్యూస్): ములుగు జిల్లా వాజేడు మండలంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా మండలంలోని టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని, వాజేడునాగారం నుండి పాయబట్ల గ్రామం వరకు బీ.టి రోడ్డు నిర్మాణం, వాజేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఏడ్జర్లపల్లి గ్రామం నుండి ముత్తారం వరకు బీ.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 లక్షల వ్యాయంతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనాన్ని ప్రారంభించినారు.


మిగతా 13లో

# దేవాలయాలను దేశాన్ని రక్షించుకోవాల్సింది మనమే



**మర్కూక్ మే 07(ప్రజాజ్యోతి)7:** సంవత్సరాల దేవాలయ నిర్మాణంలో పాల్గొనడం సంతోషం మర్కుక్ మండలం వరదరాజ పూర్ గ్రామంలో బునీల సమేత వరదరాజస్వామి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా యంత్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న చిన్న జీయర్ స్వామి మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మనం ఖర్చు చేసే దాంట్లో ఎంతో కొంత దేశానికి దేవాలయాలకు ఇచ్చి మన ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. రూమ్ నగరం కంటే ముందే ఈ దేవాలయం నిర్మించబడ్డదని 700 సంవత్సరాల క్రితం గూడ వంశస్థులు ఈ దేవాలయాన్ని నిర్మించాలని కంచిలో దేవాలయం లో జరిగే ప్రతి కంకర్యాలు ఇక్కడ జరుగుతున్నాయని అన్నారు. గుడులు కొత్తవి కట్టడం కాదని పాత దేవాలయాలనే పున ప్రతిష్ట చేసి వాటిని కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వాలు దేవాలయాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి కానీ అలా కావడం లేదన్నారు. దేవాలయాల నుండి కులవృత్తులు, సబ్బండ వర్గాలు అభివృద్ధి కాబట్టి అన్నారు. 700 సంవత్సరాల పూర్వం నిర్మించబడ్డ ఆలయానికి పున ప్రతిష్ట కార్యక్రమానికి రావడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ధన్యత పొంది భగవంతుని ఆశీస్సులు నిండుగా ఉంటాయన్నారు. మరో వెయ్యి సంవత్సరాలు కాలానికి ఈ దేవాలయం పున ప్రతిష్ట కార్యక్రమం నాంది పలకను ఉందన్నారు. పురాతన దేవాలయానికి తన వంతుగా లక్ష పది వేల విరాళం ఇచ్చారు. గతంలో ఇక్కడ జరిగిన సాంస్కృతిక వైభవ వానికి ఆనవాళ్ళు స్పష్టంగా కనిపిస్తున్నాయని వాటిని నాలుగు సంవత్సరాల్లో గా పూర్తి హంగులతో పూర్వ వైభవం తీసుకొచ్చేలాగా కృషి చేయాలని అన్నారు. దేశంలో జరుగుతున్న దాడులపై ప్రతి ఒక్కరు స్పందించాలని దేశాన్ని ఎవరైనా విచ్ఛిన్నం చేయాలని చూస్తే కులమత వర్ణ వర్గ తేడా లేకుండా దేశం వైపు చూసేందుకే భయపడాలా చేయాలన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేవాలయాల ద్వారానే క్రమశిక్షణ ధర్మం అలవర్చుకొని మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని దేవాలయాల పునః ప్రతిష్ట కార్యక్రమం ద్వారా ఈ వైభవాన్ని రాబోయే తరాలకు అందించే బృహత్తర కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. మరి కొంతమంది భాగస్వామ్యమై ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. దేవాలయాలు బాగుంటేనే మన ఇల్లు మన గ్రామం మన దేశం బాగుంటుందని దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాల్పడాలని అన్నారు. గత ఐదు నెలల నుండి గ్రామస్తుల సహకారంతో ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ నిరంతర శ్రమ చేయడం మూలంగా అందుకు ఆయనకు ప్రత్యేకంగా చిన్న జీయర్ స్వామి సన్మానించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ శ్రీనివాస్చార్యులు వరదరాచార్యులు పురుషోత్తమాచార్యులు గోపాల్ వరుణ్ వర్ధనాచార్యులు వేణు పంతులు నరేష్ ప్రవీణ్ నవీన్ కప్పర ప్రసాదరావు డాక్టర్ ఆకుల నరేష్ బాబు అంతటి నరసింహులు బ్రహ్మానందరెడ్డి రామకృష్ణారెడ్డి చారి గురు బాల బ్రహ్మాచార్యులు స్థపతి తదితరులు పాల్గొన్నారు.

# కోహెడలో వర్షానికి కూలిన చర్చిని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కోహెడ, మే 7 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన తీవ్ర గాలివాన బీభత్సానికి సీయోను ప్రార్థన మందిరం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో చర్చి పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో పాటు, పలు విలువైన పరికరాలు పాడయ్యాయి. ఈ సంఘటనపై స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బుధవారం ప్రత్యక్షంగా చర్చిని సందర్శించారు. అక్కడి నష్టాన్ని స్వయంగా పరిశీలించిన మంత్రి, చర్చిలో ప్రార్థనలు నిర్వహించే వందలాది మంది సభ్యుల పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చర్చి పునర్నిర్మాణానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది. తగిన నిధుల మంజూరు కోసం వెంటనే చర్యలు తీసుకుంటాం, అని హామీ ఇచ్చారు. అంతేకాక, సంబంధిత అధికారులకు అవసరమైన సహాయాన్ని వేగంగా అందించాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చర్చిని పునరుద్ధరించేందుకు ప్రభుత్వ స్థాయిలో చొరవ తీసుకుంటామని తెలిపారు. మంత్రితో సందర్శించిన వారు సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్, శెట్టి సుధాకర్ పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేవెళ్లలో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి

చేవెళ్లలో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఘనంగా ప్రారంభమయ్యాయి. చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది వెంకటేశం గుప్తా, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటి అధ్యక్షులు కుంచం శివకుమార్ గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు మందుముల సరితల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణపతి హోమం, అమ్మవారికి ఫలాభిషేకాలు, పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రాంగణం భజనలు, కీర్తనలతో ఆలయం మారుమోగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణానికి అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సూచించారు. ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. తద్వారా మనసుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉడుత రఘు, మందుముల ప్రభు, మందుముల శ్రీను, క్రిష్ణ సామ్రాట్, వీరేందర్, రెడ్డిశెట్టి మధు, రెడ్డిశెట్టి శ్రీను, కుంచం శ్రీను, కుంచం నవీన్, కుంచం సతీష్, గడ్డం నాగరాజు, దయానంద్, చిత్తనూరి రాజు, రెడ్డిశెట్టి నర్సింలు, భద్రసేన, ఇంద్రసేన, కుంచం వేణు, రెడ్డిశెట్టి శంకరయ్య రెడ్డిశెట్టి ప్రభు, విజయ్మెడికల్ ఆనంద్, విజయ్ మరియు ఆర్యవైశ్య సభ్యులు, మహిళాసభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

**యాచారం, మే 07 (ప్రజాజ్యోతి):.** మండల కేంద్రంలో బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ ప్రొద్దుటూరి సురేందర్ గుప్త ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. సాక్షాత్తు పరమేశ్వరి అవతారమైన వాసవీదేవ వృత్తాంతం వేల ఏళ్ల నాటి నుంచి ప్రాశస్త్యం కలిగి ఉందని నాటి ఆమె త్యాగాలు స్మరించుకోదగినవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు ప్రొద్దుటూరి.రవీందర్ గుప్త, విషంశెట్టి సంతోష్ గుప్త, గుద్దేటి ప్రవీణ్ గుప్త, వీరబొమ్మల రాజుగుప్త, ఆకుల అనంతం గుప్త, కొండ నరేష్ గుప్త, విషంశెట్టి కిరణ్ గుప్త, కొండ భరత్ గుప్త తదితరులు పాల్గొన్నారు





# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సహకరించాలి సిఐటియు

**కార్మికుల హక్కులను పరిరక్షించాలి**

**లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు**

**కుత్బుల్లాపూర్ మే 7(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి మరియు అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియాలలో 20 మే 2025 దేశభక్తి సమ్మెను జయప్రదం చేయడానికి యాజమాన్యాలు సహకరించాలని సమ్మె నోటీసులు బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల పైన కార్మిక హక్కుల పైన ఎక్కుపెట్టిన యుద్ధంలో దేశవ్యాప్తంగా కార్మిక లోకం ఐక్యమై పోరాటం చేస్తున్నదని అన్నారు. యుద్ధంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలకు , కార్మికులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లు అమలు చేయాలనే ఆపేక్ష అనేది ముఖ్యమైన భాగంగా ఉందన్నారు. ముఖ్యంగా పని గంటలు పెంపుదల మరియు పని పరిస్థితులలో మార్పులు ట్రేడ్ యూనియన్ హక్కులను హరించడం శ్రమ దోపిడీని తీవ్రతరం చేయడం కార్పొరేట్ల లాభపేక్ష నెరవేర్చడం కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటీకరణ ఆపాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భీ.మణిక్యం, ప్రవీణ్, నీరుడి యాదయ్య, కే. ఆంజనేయులు, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవానికి హాజరైన మాజీ ప్రణాళిక సభ్యుడు నగేష్ షెట్కార్...

**కల్హేర్. 7.మే.ట ప్రజా జ్యోతి** :సంగారెడ్డి జిల్లాలో ని లింగాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వరాస్వామి కళ్యానోత్సవ సందర్భంగా కొండాపూర్ శ్రీ సంగారం మహరాజు, నగేష్ శెట్కార్ మాజీ ప్రణాళిక సంఘము, శ్రీనివాస్ శెట్కార్ పీసీసీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి,బర్దిపూర్ అప్పుగారు, గ్రామ మాజీ సర్పంచ్ సతీష్, రాధాకృష్ణ, తైదపల్లి ఈశ్వరప్ప, బురుజు క్రింది శంకరప్ప జ్ఞానేశ్వర్ గౌడ్,నారా సంతోష్,మంగలి శంకర్, అన్నే. శ్రీనివాస్,పండరి మొదలగు వారు పాల్గొన్నారు.



# రాజ్యాంగం పూర్తిగా అమలు కావడం లేదు

**రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం లేదు**

**రాజ్యాంగం అమలు పూర్తి స్థాయిలో లేనందువలనే కుల మత విద్వేషాలు**

**స్వతంత్ర భారతంలో అధికారంలో ఉన్న ఏ ఒక్క పార్టీ రాజ్యాంగాన్ని అమలు పరచడంలేదు**

**ప్రతి పార్టీ రాజ్యాంగ సవరణలు మీద దృష్టి తప్ప అమలు చేయడంలేదు....ఆవేదన వ్యక్త పరిచిన కవులు,కళాకారులు**

**రాజ్యాంగం ఆవశ్యకత వంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన దరువు అంజన్న కు వక్తల అభినందనలు**




**కుత్బుల్లాపూర్ మే 7(ప్రజా జ్యోతి) బీ** తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో,తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో ,చిత్తారమ్మ ఫంక్షన్ హాల్ లో ,భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి కవులు ,కళాకారులు,పాత్రికేయులు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు,అనంతరం వక్తలు మాట్లాడుతూ, రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి, గాయకులు దరువు అంజన్న ను అభినందిస్తూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని,కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదు అని,రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు,జరిగితే, సమానత్వం ,సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు ,మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని,ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, పాశం యాదగిరి,బత్తుల సిద్దేశ్వర్ పటేల్,ఆస్కాని మారుతి సాగర్, సుప్రజ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్, రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, సొంటి రెడ్డి పున్నా రెడ్డి,గడ్డమీది బాల్ రాజ్,సి పి ఎం నాయకుడు ఉమా మహేష్, జర్నలిస్ట్ సుగ్రీవుడు, చిరుమర్తి రాజు, బైరాగి మోహన్ రాచకొండ రమేష్, విశ్వనాధుల పుష్పగిరి, మల్లేష్,అంజి బాబు, జర్నలిస్ట్ భాస్కర్, వాసాల బాలరాజ్,సాయిరాజ్, ప్రసన్న అక్క,కవులు ,కళాకారులు ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అపురూప కాలనీలో మన్యం దొర "అల్లూరి వర్ధంతి వేడుకలు"...

**ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ మే 7(ప్రజా జ్యోతి) :** 130 – సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ చౌరస్తాలో నిర్వహించిన మన్యం దొర అల్లూరి వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ధైర్యం, త్యాగం, దేశభక్తి, స్వాతంత్ర పోరాటంలో చిరస్మరణీయంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, పిఎస్ఎన్ రాజు, రామకృష్ణ, వల్లభనేని రమణ, శేషా చారి, దుర్గా రావు, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ తిప్పా రెడ్డి, సెక్రెటరీ కంచ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజబాబు, కోశాధికారి మస్తాన్ బాబు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 354 లోని ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా ఆధికారులకు అభినందనలు



**కుత్బుల్లాపూర్ మే 7(ప్రజా జ్యోతి) :** కె ఎల్ యూనివర్సిటీ కబ్జా చేసిన ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని, అలాగే సర్వేనెంబర్ 354లో ఉన్నటువంటి 12ఎకరాల భూముల లో నిర్మాణమైన అక్రమ నిర్మాణాలను నిన్న సాయంత్రం హైడ్రాధికారులు కూల్చివేసి అక్కడ ప్రభుత్వ భూమి అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేయడాన్ని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి అభినందిస్తుందని ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీ,అదేవిధంగా 354లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కాపాడాలని గత కొద్ది రోజులుగా పత్రికా విలేకరులు, కొన్ని సామాజిక సంస్థల నాయకుల తో పాటు సిపిఐ పార్టీగా ప్రభుత్వ అధికారులకు ఆ స్థలాన్ని కాపాడాలని అనేక వినతులు ఇచ్చిందని అందులో భాగంగానే నేడు హైడ్రా అధికారులు కాపాడారని ఈ ప్రభుత్వ భూములను కాపాడటానికి ప్రయత్నించిన ప్రతి ఒక్కరికి సిపిఐ పార్టీ అభినందనలు తెలియజేస్తున్నది, ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు మాట్లాడకపోవడం దారుణమని దీన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు కుత్బులాపూర్ నియోజకవర్గంలో పోరాటం చేస్తున్న ఒకే ఒక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. హైడ్రా అధికారులు కేవలం సర్వే నెంబర్ 354లోని భూములనే కాకుండా గాజులరామారంలో సర్వేనెంబర్ 329, 342, 326, 307, లలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కూడా కాపాడాలని కేవలం ఒక దగ్గర కాపాడి మరోచోట కాపాడకపోవడాన్ని అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. కావున ఇలాంటి అనుమానాలకు తావు లేకుండా హైడ్రా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అన్యాక్రాంతమైనటువంటి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలను కలుపుకొని ప్రభుత్వ భూములను కాపాడుకుంటామని అది ప్రజలదే కాబట్టి ప్రజలకు చెందేలా పోరాటం చేస్తామని ఆ దిశగా ప్రజలను సమీకృతం చేసామని వారిని పోరాటాల కోసం సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు ఇప్పటికైనా మిగతా రాజకీయ పక్షాలన్నీ సిపిఐ పార్టీ చేసే పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు, అది నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు.



**జగన్మాత వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం**

**కల్హేర్. 7.మే. ట ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో ని మాసనపల్లి లోని శ్రీ సంగమేశ్వర ఆలయంలో శ్రీ జగన్మాత వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని పురస్కరించుకొని అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనార్థం చేసుకొని అమ్మవారి యొక్క దీవెనలు సకల జనులకు ఉండాలని. భారతదేశ ప్రజలు సుఖ సంతోషాలతో కలిసికట్టుగా ఉండాలని కోరుకున్నట్లు ఆర్యవైశ్య సంఘం చెందిన సభ్యులు తెలిపారు. ఇట్టి పూజా కార్యక్రమంలో దారం చంద్రమోహన్. .మార్తి హనుమాన్లు సేట్.చినరి భాస్కర్. వెంకటేశం. కిషన్. తదితర సభ్యులు ఆర్యవైశ్య సహోదరులు పాల్గొన్నారు

# దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

**- బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి**

**- మల్లన్న గుడి నిర్మాణానికి 5 లక్షలు విరాళం అందజేసిన బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి**

**చేవెళ్ల మే 07(ప్రజా జ్యోతి):** దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు.చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న మల్లన్న స్వామి దేవాలయ నిర్మాణానికి చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి కుమారుడు బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి 5 లక్షల రూపాయలు దేవాలయ కమిటీకి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవాటు చేసుకోవాలన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు వైభవ్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గుత్తి మల్లేష్, ఇంద్రసేనారెడ్డి, బురాన్ విట్టలయ్య, టేకులపల్లి మల్లేష్, జై సింహ రెడ్డి, చేగురి ప్రవీణ్ కుమార్ రెడ్డి, అశోక్, ప్రకాష్, నితీష్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కుకింగ్ పోటీలో విజేతగా రీజెన్సీ కళాశాల

**శేరిలింగంపల్లి,మే 07 (ప్రజాజ్యోతి):** యువ చెఫ్స్ లో ఉన్న నైపుణ్యం, సృజనాత్మకతను వెలికితీసే ఉద్దేశంతో తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ (టీసీఏ) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన టీసీఏ క్యులినరీ లీగ్ 2.0 పోటీలో రీజెన్సీ కళాశాల విజేతగా నిలిచింది.రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో ఐదు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. అవి.. వరంగల్ గ్లోబల్ కళాశాలలో మిల్లెట్ మానియా, నిజామాబాద్ ఇన్ఫినిటీ కళాశాలలో తెలంగాణ ఫుడ్ చాలెంజ్, కరీంనగర్ కిమ్స్ కళాశాలలో బిర్యానీ వెర్సస్ పులావ్, హైదరాబాద్ ఐఐహెచ్ఎంసీఏలో ది ఆర్ట్ ఆఫ్ ప్లేట్, హైదరాబాద్ రీజెన్సీ కళాశాలలో నియో తెలంగాణ నిర్వహించారు. ప్రతి విభాగంలో ఉత్తమంగా నిలిచిన రెండు బృందాలు గ్రాండ్ ఫినాలేకి అర్హత సాధించాయి. ఈ ఫినాలే ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ (ఐహెచ్ఎం-హైదరాబాద్) వేదికగా జరిగింది. ఇది కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర ప్రభుత్వ సంస్థ. ఈ పోటీ ద్వారా రాష్ట్రంలోని యువతలో వంటపై



మక్కువ కలిగేలా చేయడం, స్థానిక వంటకాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. రైస్ కుకింగ్ ఛాలెంజ్' ఇది సృజనాత్మకతకు పరీక్ష ఈ గ్రాండ్ ఫినాలేలో పోటీదారులు గంటన్నర పాటు సాగిన 'రైస్ కుకింగ్ ఛాలెంజ్'లో తలపడ్డారు. ఈ పోటీలో పాల్గొన్న వారికి ముందుగా తెలియని పదార్థాలు ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెఫ్ ధర్మేందర్ లాంబా మాట్లాడుతూ ఇది తెలంగాణ వంట కళకు గర్వకారణం అన్నారు. ఇది ఒక పోటీ మాత్రమే కాదని, తెలంగాణలో ఉన్న స్థానిక వంటకాలను గుర్తించేందుకు, భవిష్యత్ చెఫ్లను ప్రోత్సహించేందుకు రూపుదిద్దుకున్న ఒక ఉద్యమంగా నిలిచిందన్నారు.

# హిందూ ఆలయాల అభివృద్ధి దాతలు సహకరించండి

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .మే . 7 (ప్రజా జ్యోతి ):** హిందూ ఆలయాల అభివృద్ధి దాతలు సహకరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పిలుపునిచ్చారు . బోయినపల్లి లో తిరుమల తిరుపతి దేవాలయం గ విరాజిల్లుతున్న న్యూ సిటీ కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం కోసం ప్రముఖ వ్యాపారవేత్త సుమంత్ రెడ్డి సహకారంతో సుమారు 10 లక్షల రూపాయల తో కొత్త రథానికి పనులు బుధవారం ఆలయ ప్రాంగణం సమీపం లో ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రథాన్ని భద్రం రుచడానికి షెడ్డును నిర్మిస్తున్నారు ఈ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి దాత సుమంత్ రెడ్డి, జంపన ప్రతాప్, లు ముఖ్య అతిథులుగా ఫల్గుణి శాస్త్రోక్తంగా భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల తో కలిసి జంపన ప్రతాప్ సుమంత్ రెడ్డి ని ఘనంగా సత్కారించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆలయ అభివృద్ధికి దాతల ముందుకు రావాలని, హిందూ దేవాలయాల పరిరక్షణ అభివృద్ధి ప్రతి ఒకరి బాధ్యత అని అన్నారు పిల్లలకు చిన్ననాటినుండే భక్తి పట్ల ఆసక్తి కలిగే విధానగా తల్లిదండ్రు నిత్యం దేవాలయాల వద్దకు తీసుకువెళ్లే వెళ్లేందుకు కృషి చేయాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు .. కార్యక్రమం లో ఆలయ



కమిటీ సభ్యులు , నారాయణ , లక్ష్మణ్ , రామ్ మోహన్ రావు , ఆలయ అర్చకులు , పవన్ స్వామి , దీపక్ స్వామి , శ్రీధర్ స్వామి తదితరులు పాల్గున్నారు

# రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా సందీప్ ముదిరాజ్ ఎన్నిక



**రాజేంద్రనగర్, మే 07 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం రాజేంద్రనగర్ డివిజన్ నూతన బిజెపి అధ్యక్షుడిగా సందీప్ ముదిరాజ్ ను నియమిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజేంద్రనగర్ డివిజన్ సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బొక్కా బాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొమురయ్య,హరి కిషన్ ,సోల్కర్ రెడ్డి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. .డివిజన్లో బిజెపి పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు. గతములో రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన అనుభవం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యం చేస్తూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తామన్నారు.



# ఘనంగా వి.వి.సి మహీంద్రా సర్వీస్ సెంటర్ ప్రారంభం

**వి.వి.సి గ్రూప్ ఎండీ రాజేంద్రప్రసాద్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఎల్బీనగర్ జిల్లెలగూడ పరిధి లోని న్యూ గాయత్రి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి.వి.సి మహీంద్రా సర్వీస్ సెంటర్ ను వి.వి.సి గ్రూప్ ఎండీ రాజేంద్రప్రసాద్, మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్ జెడ్.హెచ్.సి.సి ప్రత్యూష్ బోస్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం సర్వీస్ సెంటర్ లో ప్రత్యేక పూజలు చేసిన రాజేంద్రప్రసాద్ సర్వీస్ సెంటర్ లోని ఉద్యోగులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా సర్వీస్ సెంటర్ కు వచ్చే వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా సర్వీస్ జనరల్ మేనేజర్ చైతన్య, సర్వీస్ మేనేజర్ ప్రసన్న మాట్లాడుతూ.. జిల్లెలగూడలో తమ సర్వీస్ సెంటర్ ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా డెంటింగ్ మరియు పెయింటింగ్ పై 20% తగ్గింపు, వాహన విడి భాగాలపై 20% తగ్గింపు, వాల్యూ యాడెడ్ సేవలు మరియు మ్యాక్సీ కేర్ పై 10% తగ్గింపు, ఇంటీరియర్ క్లీనింగ్ మరియు టెఫ్లాన్ కోట్ పై 10 శాతం తగ్గింపు మరియు పలు రకాల సేవలపై ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం..7995558871 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ సెంటర్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు ..

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ . మే . 7 (ప్రజా జ్యోతి ):** వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు సికింద్రాబాద్ రాణీగంజ్ ఆర్య వైశ్య వ్యాపారస్తుల అధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మహంకాళి %ఖుఎజూ% సైదయ్య , బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీర శ్రీకాంత్ లు ఫల్గుణి ప్రత్యక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమం లో బాల శంకర్, నేతి సంజీవ్, సోమ జయ కృష్ణ, కట్టా శ్రీనివాస్ గుప్తా, ముస్త్యాల కమలాకర్, రాజు, నవీన్, సంతోష్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# ఇండియన్ ఆర్మీకు జోహార్లు తెలిపిన పిఎసి చైర్మన్ గాంధీ

**ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి నా జోహార్**



**శేరిలింగంపల్లి, మే 07 (ప్రజాజ్యోతి):** ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి జోహార్లు అని, ఉగ్రవాదుల పహల్గామ్ దాడికి కౌంటర్ గా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధుర్ విజయవంతం అయిన శుభ సందర్భంగా భారత సైన్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసినపీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవనికి నేను గర్వపడుతున్నాను అని, భారతీయులు గా మనందరికీ ఎంతో గర్వకారణం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ సందర్భంగా 5 చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... భారత సాయుధ బలగాలు కొనసాగిస్తున్న ఆపరేషన్ సిందూర్‌కు పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నాం అని, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు దేశ ప్రజలందరినీ గర్వపడేలా చేశాయని పిఎసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.ఈ సమయంలో ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా సంఘీభావంగా, ఐక్యంగా నిలబడాలని కోరారు.భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశ రక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానుఅని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఒక భారతీయ పౌరుడిగా, నేను ముందుగా మన సాయుధ దళాలకు బలంగా అండగా నిలుస్తున్నాను.ఉగ్రవాద నిర్మూలన కోసం భారత సైన్యం చేపట్టిన ఈ ధైర్యవంతమైన చర్య దేశ భద్రతకు నిదర్శనం. ఈ దాడులు మన సైన్యం సామర్థ్యం, ధైర్యాన్ని ప్రపంచానికి స్పష్టంగా చాటాయి. మనమంతా ఒకే గొంతుకై, ఒకే స్వరం వినిపిద్దాం – జై హింద్!" అని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని, దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

# మాతృ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

**మామొరబుల్ సెలెబ్రేషన్' పేరుతో నిర్వహించిన కేర్ హాస్పిటల్స్**



**హైదరాబాద్, మే 07 (ప్రజా జ్యోతి) :** మే 11 మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ 'ఎ మామొరబుల్ సెలెబ్రేషన్' పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ వేడుకలో తల్లుల గొప్పతనాన్ని సెలబ్రేట్ చేశారు. మాతృమూర్తులు, పిల్లలు, కేర్ గివర్లు, సిబ్బంది అందరూ కలిసి ఆనందంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలికో లిమిటెడ్ వైస్–చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వనిత దాట్ల హాజరై, మాతృమూర్తుల శ్రమ, మమకారం, శక్తి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ సీఓఓ నిలేష్ గుప్తా, సీనియర్ ఓబ్స్టెట్రిషియన్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్.వి.లక్ష్మి, సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శైలజ కంభంపాటి తల్లుల ఆరోగ్యం, కుటుంబాలలో వారి పాత్ర గురించి ముఖ్యంగా తెలియజేశారు. పిల్లల కోసం ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ 'మదర్స్ హెల్త్' అనే ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజ్ ను విడుదల చేసింది.

# జిల్లా స్థాయి సెమినార్ ను విజయవంతం చేయండి

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి**



**చేవెళ్ల మే 07(ప్రజా జ్యోతి):** కులం సామాజికం మతం వ్యక్తిగతం మతసామరస్యం పౌరుల బాధ్యత అనే అంశంపై సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో జిల్లా సెమినార్ %అబ% చేవెళ్ల అంబేద్కర్ భవన్ లో ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్నామని సెమినార్ ను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పిలుపునిచ్చారు. బుధవారం బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు అంజయ్య ఆధ్వర్యంలో సెమినార్ కు సంబంధించిన కార పత్రాన్ని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో అతిథి గృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి మాట్లాడుతూ... సమాజంలో రోజురోజుకు అసమానతలు పెరిగిపోయి కులపరమైన విభజనతో పాటు మతపరమైన విభజన తీసుకువచ్చి ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే పరిస్థితి నెలకొందని దీనికి కారణం ప్రభుత్వాల రాజకీయాల మనగూడెం కోసమే అని ఆయన అన్నారు. నేడు కులం లేకుండా మతం లేకుండా రాజకీయాలు చేయడం లేదని రాజకీయ స్వలాభం కోసం నేడు కులమత బేధాలు విభజన జరుగుతుందని ఇవి విభజన కారణంగా ప్రజల్లో అనైక్యత లోపించి ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే పరిస్థితి నెలకొని ఉందని ఇలాంటి పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ అవగాహనను ప్రభుత్వాలు కల్పించాలని కానీ ప్రభుత్వాలు రాజకీయాలు చేస్తున్నారే తప్ప ప్రజల సమస్యల మీద పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అవగాహన సెమినార్ నిర్వహిస్తుందని ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎన్ఎం ఖలీల్, సామాజిక ఉద్యమ నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, బి కే ఎం యు రాష్ట్ర అధ్యక్షులు కాల కొండ కాంతయ్య పాల్గొంటారని ఈ సెమినార్ కు వ్యవసాయ కార్మిక సంఘం ఏఐటియుసి సిపిఐ ప్రజాసంఘాల కార్యకర్తలతో పాటు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, స్వరూప, గీత పనివారాల సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్ గౌడ్, సుభాన్ రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నార్సింగిలో ఓ వాపార్టుమెంటులో అగ్నిప్రమాదం

**అగ్ని ప్రమాదంలో కొరియోగ్రాఫర్ పోలేటి వీరేందర్ రెడ్డి మృతి**

**రాజేంద్రనగర్, మే 07 (ప్రజా జ్యోతి) :** ఏసీలో షార్ట్ సర్క్యూట్ వల్ల ఓ కొరియోగ్రాఫర్ మృతి చెందిన ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ శ్రీనగర్ కాలనీలోని కుతుబ్ ఆర్కేడి అపార్ట్మెంట్లో ప్లాట్ నెంబర్ 301 లో నివాసముంటున్న సినిమా డాన్సర్ కొరియోగ్రాఫర్ పోలేటి వీరేందర్ రెడ్డి (38) నివాసం ఉంటున్నాడు బుధవారం అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో ఏసీలో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి రూమ్ పూర్తిగా దగ్ధమైంది. మరో గదిలో నిద్రిస్తున్న సందర్భంలో మంటలు గమనించిన పోరుగు వారు వెంటనే స్పందించి డయల్ 100 కు మరియు ఫైర్ డిపార్ట్మెంట్ కి సమాచారం ఇచ్చారు. పోలీసులు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి గదిలో ఉన్న కొరియోగ్రాఫర్ వీరేందర్ రెడ్డిని బయటకు తీసి సిపిఆర్ ప్రయత్నాలు చేసిన అప్పటికే మరణించారని వైద్య సిబ్బంది ధ్రువీకరించారు. ఇంట్లో ఉన్న ఫర్నిచర్, దుస్తులు, విలువైన పత్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయి పోలేటి వీరేందర్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భూ తగాదాల్లో కుటుంబ సభ్యులపై దాడులు

**- కర్రలు, రాళ్లు, రాడ్లతో దాడులకు పాల్పడిన ఘటన**

**- వ్యక్తులిద్దరికీ గాయాలు ఆసుపత్రికి తరలింపు**

యాచారం, మే 07 (ప్రజాజ్యోతి): భూ తగాదాల విషయంలో ఓ కుటుంబ సభ్యులు మరో కుటుంబ సభ్యులపై దాడి చేసి గాయపరిచిన ఘటన మీసాల తండా కేస్లీ తండాలో మంగళవారం జరిగింది. బుధవారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మీసాల తండా కేస్లీ తండాకు చెందిన నేనావత్ భాస్కర్ (40) మంతన్ గౌరెల్లి రెవెన్యూలో సర్వే నెంబర్ 44 లో ఎకరా భూమిని కలిగి ఉన్నాడు. పొలం సమీపంలో అక్కడ ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నాడు. అయితే ఈ క్రమంలో ఈ నెల 6న భాస్కర్ ఇంట్లో ఉన్న సమయంలో భాస్కర్ తల్లిదండ్రులు, సోదరులు, సోదరుల కుమారులు మిట్ట మధ్యాహ్నం వేళ వీరంతా ఒక్కసారిగా గుంపులుగా వచ్చి మూకుమ్మడిగా పొలంలో పనిచేస్తున్న భాస్కర్ కుటుంబ సభ్యులపై దాడికి దిగారు. కర్రలు, రాళ్లు, ఐరన్ రాడ్లతో దాడులకు పాల్పడి కుటుంబీకులను గాయపరిచారని దాడుల్లో నేనావత్ రాకేష్ (23), నేనావత్ పవన్ (28) లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయ పడిన వారిని వెంటనే యాచారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడినుంచి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ స్పష్టం చేశారు.

# జిల్లా ప్రజల అభివృద్ధి మా లక్ష్యం: సురేష్ శెట్కర్, జహీరాబాద్ ఎంపీ

**-ప్రస్తుతం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు చేరాలి.**

**-అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు విజయవంతం చేయాలి**

**-ఎంపీ సురేష్ శెట్కర్ అధ్యక్షతన( దిశ)జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం**





**సంగారెడ్డి , మే 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** జిల్లా ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందటమే తన లక్ష్యమని జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ అన్నారు. బుధవారం ఎంపీ సురేష్ శెట్కర్ అధ్యక్షతన జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సహ అధ్యక్షులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ముఖ్య అతిథులుగా, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి ,మల్క కొమురయ్య, టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరయ్యారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ఈ సమావేశంలో సమీక్షించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం, విద్యా, ఆరోగ్య రంగాల్లో జరుగుతున్న పనులపై చర్చ జరిగింది. అధికారులచే సమర్పించబడిన వివరాల ఆధారంగా, సమస్యాత్మక అంశాలు గుర్తించబడి వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇవ్వబడ్డాయి. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న 165 నేషనల్ హైవే పనులు వెంటనే పూర్తి చేసేలా నేషనల్ హైవే అథారిటీస్ అధికారులు కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని వచ్చే సమావేశానికి నేషనల్ హైవే అధికారులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని పటాన్చెరువు జహీరాబాద్ నేషనల్ హైవేలో మల్కాపూర్ వద్ద, నాందేడ్ అకోలా రహదారిలో సుల్తాన్ గురు వద్ద సంపూర్తిగా ఉన్న పనులు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో విద్య, వైద్య ,గృహ,ఆరోగ్య శాఖల అధికారులను జిల్లాలో జరుగు తున్న ఆయా శాఖల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో ప్రభుత్వ పాఠశాలను నూతనంగా నిర్మించడం కోసం ఉన్న భవనాన్ని కూల్చివేశారని భవన నిర్మాణం పనులు చేపట్టకపోవడంతో విద్యార్థులు చెట్లకుంద చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు వెంటనే పాఠశాల భవనం నిర్మించేలా విద్యాశాఖ అధికారులు ,జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చెరువులు కుంటలలో మత్స్యశాఖ ద్వారా చేపల పెంపకానికి అవసరమైన చేప పిల్లల్ని జిల్లాలోని ఉత్పత్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో రోడ్లు భవనాల నిర్మాణంలో గల ఆలస్యానికి కారణాలు అడిగారు. వైద్య ఆరోగ్యం విషయంలో ఎలాంటి విధానాల అవలంబిస్తున్న ప్రజల కావలసిన అవసరాలను వివరించారు. జిల్లాలో గల క్రీడా మైదానాల పనితీరును క్రీడా అధికారులను అడిగి తెలుసుకున్నారు.క్రీడాపథకాల అమలులో పారదర్శకత, సమర్థత, వేగం పెంచాలని ఎంఎ సురేష్ శెట్కర్ అధికారులను ఆదేశించారు.జిల్లా.ప్రజల అభివృద్దే లక్ష్యంగా. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి ప్రజలకు అనిత చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందన్నారు. అన్ని శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో వ్యవసాయ, సంక్షేమ, గ్రామీణ శాఖలో గల పనులు ఏ విధంగా కొనసాగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంలో జిల్లాకు కావలసిన అవసరాలను వివరించారు. దేశాభివృద్ధిలో గ్రామాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో గ్రామాలకు కలిపే లింక్ రోడ్డు పనులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నాయన్నారు. టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రజలకు ఏ అవసరాలు ఉన్న ప్రభుత్వాలు తీరుస్తున్నట్లు ఆమె వివరించారు. సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే చేరాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ నాయకులు అధికారుల సమన్వయంతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు తక్షణం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పి డి డి ఆర్ డి ఎ జ్యోతి, దిశ కమిటీ సభ్యులు జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గం రాజ మార్గం లో కోర్టులకు వెళ్లకుండా అనేక సమస్యలు పరిష్కారం ..



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .మే 7 .( ప్రజా జ్యోతి ).** రాజీమార్గం రాజ మార్గం లో కోర్టులకు వెళ్లకుండా అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని సీనియర్ సెషన్ జిల్లా నయమూర్తి పంచాక్షరి అన్నారు , తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెడియేషన్ సభ్యురాలు వాసా వీణ గౌడ్ ఆధ్వర్యంలో బోయినపల్లి లో న్యాయ సేతు మెడిటేషన్ సెంటర్ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా సెషన్ సీనియర్ న్యాయమూర్తి పంచాక్షరి . ప్రిన్సిపాల్ ఫ్యామిలీ కోర్ట్ హైదరాబాద్ జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం శ్యామా శ్రీ లు ముఖ్య అతిథులుగా ఫల్గుణి సెంటర్ ను ప్రారంభించారు , ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ .. ఈ లాంటి సెంటర్ ల ద్వారా రాజీమార్గం రాజ మార్గం అనేక సమస్యలను పరిశీలించుకోవచ్చు అని అన్నారు , కోర్ట్ కు పోకుండా పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కకుండా విపక్షాల ను పిలిపించి రాజి చేయడమే లక్షంగా సెంటర్ లు పనిచేస్తాయని అన్నారు . మొదటి సెంటర్లు సికింద్రాబాద్ బోయినపల్లి ఏర్పాటు చేసిన నిర్వాహకురాలు వాసా వీణ గౌడ్ ను అభినందించారు , కార్యక్రమం లో %ూ×వీజ , ు% రాజు బోయినపల్లి %ూ×%, బి. బలరాం అడ్వకేట్, నిరంజన్ , స్థానికులు బండి శ్రీనివాస్ , రామారావు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నూతన అధ్యక్షునికి సన్మానం

**చేవెళ్ల మే 07(ప్రజా జ్యోతి):** ఇటీవల చేవెళ్ల బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా మున్నూరు శ్రీకాంత్ ను నియమించిన సందర్భంగా బుధవారం చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, మధుకర్ రెడ్డి, చేకూరి ప్రవీణ్ రెడ్డి, అశోక్, నితీష్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, జై సింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# శత్రుపూరిత పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బాలానగర్ డిసిపి సురేష్ పిలుపు**

**బాలానగర్, మే 07 (ప్రజా జ్యోతి) :** శత్రుపూరిత పరిస్థితులను, శత్రువుల దాడుల ఎదుర్కోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ డిసిపి సురేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు బుధవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమానికి బాలానగర్ డిసిపి సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి సురేష్ కుమార్ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. ఇండ్లపై జరిగే దాడుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జనసందోహం ఎక్కువగా ఉన్నటువంటి హోటళ్లు, సినిమాహాళ్లు, ఫంక్షన్ హాళ్లో ఉండాలని కోరారు. అధికారిక వర్గాల నుండి వచ్చే సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని మూలాలపై ఆధారపడవద్దని సూచించారు. విధులను నిర్వహిస్తున్న పోలీసులు, మిలిటరీ అధికారులు, వాయు సేన అధికారుల ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టవద్దని కోరారు. స్థానిక కాలనీలు, బస్తీల్లో ఎక్కడైనా అలజడులు, సంఘటనలు జారితే ముందుగా ప్రజలను ఇళ్ల నుండి దూరంగా తరలించాలని, కంగారు పడకుండా సమాచారాన్ని పోలీసులకు లేదా డయల్ 100 కు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాయుసేన అధికారులు, బాలానగర్ ఎసిపి హనుమంత రావు, బాలానగర్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, ట్రాఫిక్ సిఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

- తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి
- పార్టీలోకి వలస వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని కార్యకర్తల ఆవేదన
- కార్యకర్తల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలి
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేవెళ్ల ఇంచార్జ్ గుత్తా అమిత్ రెడ్డి





**చేవెళ్ల మే 07(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని అట్లాస్ ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత సాయి సమావేశాన్ని నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అబ్జర్వర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ధర సింగ్, డిసిసి అధ్యక్షుడు టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహారెడ్డి, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గుత్త అమిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం దిశ నిర్దేశం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో 9వ తేదీన పాదయాత్రలు చేపట్టి పార్లమెంట్లో బిజెపి పార్టీ అంబేద్కర్ ను అవమానించిన తీరు రాజ్యాంగాన్నికి ఎలా తూట్లు పొడుస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇలా చేయడం వల్ల రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం ఉచిత బస్సు సౌకర్యం రైతు రుణమాఫీ రైతు భరోసా, మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ కమిటీలలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని తీసివేసి కాంగ్రెస్ నాయకుల పేర్లు చేరుస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయం చేస్తామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తల కృషి పట్టుదలతోనే ప్రభుత్వం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. 2017 నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదాకా పార్టీలో ఉన్న కార్యకర్తలకు పదవులు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు.

**విస్తృత సాయి సమావేశంలో కార్యకర్తల అసంతృప్తి**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారిని గుర్తించడం లేదని ఇతర పార్టీలో నుంచి వచ్చిన వారికి పదవులను కేటాయిస్తున్నారని నాయకులు కార్యకర్తలు ఆవేదన వెలిబుచ్చారు. గతంలో కూడా వాళ్ళ పెత్తనమే ఉండేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వాళ్ళ పెత్తనమే నడుస్తుందన్నారు. కష్టపడ్డ వారిని పక్కన పెట్టి ఎమ్మెల్యే యాదయ్య తన అనుచరులకు పదవులు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరి వెంబడి తిరగాలో తెలియక అయోమయ పరిస్థితిలో ఉన్నామన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇతర పార్టీల వారికి పదవులు ఇచ్చారని అడిగితే బూతు మాటలు తిడుతూ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ కల్పించుకొని తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. పార్టీలో అందరినీ కలుపుకొని పోవాలని అలా చేస్తే పార్టీ బలంగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులకు అన్యాయం జరిగిందని వారి బాధలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు బలవంత్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, సర్దానగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఐదు మండలాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మానయ్య, వెంకటయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, కొండల్ యాదవ్, నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు పెంటారెడ్డి, చేవెళ్ల మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, భార్గవ్ రామ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, సుశాంత్, ఉపేందర్ రెడ్డి, సంజయ్ రెడ్డి, మైనార్టీ కన్వీనర్ అశ్ఫక్, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ అనుబంధ సంఘాల అధ్యక్షులు మైనార్టీ విభాగాల అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల వద్ద ఏ భూములు స్వాధీనం చేసుకోవద్దు

**యాచారం, మే 07 (ప్రజాజ్యోతి):** మేడిపల్లి, నానక్ నగర్, తాటిపర్తి, కురుమిద్ద గ్రామాల్లో రైతుల వద్ద నుంచి ఏ భూములు స్వాధీనం చేసుకోవద్దని హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినా.. ఆర్డర్ ను అధికారులు బేఖాతారు చేస్తున్నారని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు అన్నారు. రెవెన్యూ అధికార యంత్రాంగం కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తున్నారని హెచ్చరించినా చట్ట వ్యతిరేకంగా బలవంతంగా భూముల్లోకి చొరబడి దౌర్జన్యంగా రైతులను భయభ్రాంతులను చేసి భూములకు కంచె వేయిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో ఆర్డిఓ, తహసిల్దార్ పై ఫిర్యాదు చేసినా పట్టించుకోని కలెక్టర్ నారాయణ రెడ్డికి హై కోర్టు షో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కోర్టు ధిక్కరణకు గాను కోర్టు కి స్వయంగా వచ్చైనా, అడ్వకేట్ ద్వారానైనా సమాధానం చెప్పాలని షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలు చేపడుతూ తప్పుడు చర్యలకు పాల్పడుతున్నారని చర్యలను నివారించిన రైతులను, ప్రజలను బెదిరించారని పేర్కొన్నారు. ఇకనైనా కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్ చట్ట ప్రకారం నడుచుకోవాలని కోర్టు ఆర్డర్ ను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. లేని క్రమంలో ఈ ప్రాంత రైతులకు ఆందోళన చర్యలు చేపట్టడం కొత్తేమీ కాదని రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిది



**రాజేంద్రనగర్, మే 07 (ప్రజా జ్యోతి):** దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్,మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాకిస్థాన్ లోని తీవ్రవాద శిబిరాలపై భారత్ దాడి నేపథ్యంలో మాటాడుతూ..ఉగ్రవాద సంస్థలను కూకటివేళ్లతో సహా పెకిలించి వేసేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.పాకిస్థాన్ లోని తీవ్రవాద శిబిరాలపై భారత్ దాడికి రాష్ట్రం,దేశమంతా మద్దతు ఇవ్వాల్సిన అవసరముందన్నారు. పార్టీలకు అతీతంగా దేశమంతా సైన్యం వెంట నడుస్తుందన్నారు. భారతీయులందరం ఏకమై ఐక్యత చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద మూకల నిర్మూలన కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన కోరారు.ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రపంచ దేశాలు భారతదేశానికి మద్దతు పలుకుతున్నాయన్నారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా మన దేశం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేసిందని తెలిపారు.ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పహల్గాం ఉగ్రదాడిలో మన దేశ అమాయక ప్రజలు మృతి చెందడంతో ప్రజలు కన్నీరు పెట్టిందని గుర్తు చేశారు.దేశ ఆర్మీ జవాన్లు ఉగ్రవాదుల నిర్మూలననే లక్ష్యంగా ఉగ్రవాదుల స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ దాడులను చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారన్నారు.మన దేశం వైపు చూడాలంటనే భయపడే విధంగా పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై దాడి చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిదన్నారు. ఆపరేషన్ సింధూర్ చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగుకావాలని ఆకాక్షించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములు





**అబ్దుల్లాపూర్ మెట్టు మే 07 (ప్రజా జ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని మునగనూరు గ్రామంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు బాల భోగ గోష్టి చచుస్థానార్చనలు, వేద ఇతిహాస పురాణ స్తోత్ర దివ్య ప్రబంధ పారాయణలు తంత్వ దివాసం ఆలయ గోపుర మంటపాదులకు ఛాయా స్వప్నం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు మంగళ శాసన పూర్వక అనుగ్రహ భూషణం నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన దేవాలయ ప్రతిష్టా మహోత్సవము నిర్వహించ సంకల్పించిన అనంత శ్రీ విభూషిత శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి స్వామి వారితో కలిసి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ రామానుజ స్వాములవారు వెళ్లే సమయానికి వెంకటేశ్వర స్వామి వారికి శంకు చక్రాలు లేవని,ఆయన సాక్షాత్తు శంకు చక్ర దారి అని భావించారన్నారు. గతం గురించి వివరించి తిరిగి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శంకు చక్రాలను అలంకరించిన మహానుభావుడు రామానుజ స్వామి వారు అన్నారు. లోకానికంతటికి గురువు భగవంతుడని భగవంతుడికి కూడా గురువు ఉంటాడని, లోకానికి అంతటికి తల్లి తండ్రి భగవంతుడని అలాంటి భగవంతుడికి కూడా తల్లి తండ్రి ఉంటారన్నారు. ఆయన గురువే అన్నారు. దైవత్వాన్ని నిరూపించేందుకు కృష్ణుడు అయ్యాడని అన్నిచోట్ల తానే ఉంటాను అని తెలిపేందుకు నరసింహుడు అయ్యాడని, ఒక్కసారి నన్ను తలుచుకుంటే చాలు మళ్ళీ మళ్ళీ నేనే తలుచుకుంటాను అనేందుకు వరాహమూర్తి అవతారం ఎత్తారని అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తల్లి మంత్రం అని, తండ్రి రామానుజాచార్యులు అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తండ్రిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామానుజ జీయర్ స్వామి వారు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మునగనూరు గ్రామానికి తీసుకొని వచ్చి ఆయనకు ఆలయాన్ని నిర్మించి స్వామివారికి తోడుగా ఇక్కడే ఉండేందుకు సంకల్పించారని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పీవీ నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రాజులను ఆలయ ప్రతిష్టాపనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారు ఆలయ కమిటీ నిర్వాహకులు పీవీ నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రాజులను శ్రీశ్రీశ్రీ రామానుజ జీయర్ స్వామి వారికి పరిచయం చేస్తూ నెలల తరబడి ఆలయ నిర్మాణం కోసం ఎంతో శ్రమించి నేడు నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి వన్నె తీసుకువచ్చారని తెలుపగా ఆయన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయానికి దేవుడి శిల్పాలను రూపొందించిన ప్రముఖ శిల్పి కుమారస్వామి,మాజీ కౌన్సిలర్ ధనరాజ్, రామానుజ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రంగ పాండురంగయ్య,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ కోసం మహారుద్రయాగం

**జహీరాబాద్, మే 07( ప్రజా జ్యోతి న్యూస్ ):** దేశం సంరక్షంగా ఉండాలని, లోక కళ్యాణం కోరుతూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్త క్షేత్రంలో చేపట్టిన మహా రుద్రయాగం 10వ రోజుకు చేరుకుంది. బుధవారం ఆలయంలో ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి, అవధూత గిరి మహారాజ్ ఆధ్వర్యంలో ఉదయం గోపూజ, గణపతి పూజ, జ్యోతిర్లింగా లకు రుద్రాభిషేకం, 11 :05 గంటలకు మహా రుద్ర యజ్ఞం ప్రారంభించి 12:11 గంటలకు పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు మాట్లాడుతూ రాక్షస పీడ నుండి దేశం విముక్తి పొందాలని, దేశాన్ని రక్షిస్తున్న సైనికుల సంక్షేమాన్ని కోరుతూ చేపట్టిన మహా రుద్రయాగం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. రాక్షస పీడ వదిలేంతవరకు యజ్ఞం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు వైదిక పాఠశాల విద్యార్థులు దేశ సైనికులకు మద్దతుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కోహెడలో వర్షానికి కూలిన చర్చిని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కోహెడ, మే 7 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన తీవ్ర గాలివాన బీభత్సానికి సీయోను ప్రార్థన మందిరం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో చర్చి పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో పాటు, పలు విలువైన పరికరాలు పాడయ్యాయి. ఈ సంఘటనపై స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బుధవారం ప్రత్యక్షంగా చర్చిని సందర్శించారు. అక్కడి నష్టాన్ని స్వయంగా పరిశీలించిన మంత్రి, చర్చిలో ప్రార్థనలు నిర్వహించే వందలాది మంది సభ్యుల పరిస్థితి గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చర్చి పునర్నిర్మాణానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది. తగిన నిధుల మంజూరు కోసం వెంటనే చర్యలు తీసుకుంటాం, అని హామీ ఇచ్చారు. అంతేకా

## బీజేపీ పార్టీ బలోపేతమే లక్ష్యం

### పార్టీ నూతన అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్ గౌడ్

**శామీర్ పేట్, మే 07,(ప్రజాజ్యోతి) :** బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తప్పెట్ల నరేందర్ గౌడ్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన తప్పెట్ల నరేందర్ గౌడ్ బిజెపి పార్టీ మండలం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎంఎల్ కంటెస్ట్ అభ్యర్థి ఏనుగు సుదర్షన్ రెడ్డి, జిల్లా బిజెపి అద్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజి అధ్యక్షులు విక్రమ్ రెడ్డిలను కలిసి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో మూడుచింతలవల్లి మండల పార్టీ బిజెపి అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు పార్టీ పెద్దలకు రుణపడి ఉంటానన్నారు. పార్టీని అన్ని గ్రామాల్లో ముందుకు తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే మూడుచింతలపల్లి మండలం నారాయణపూర్ గ్రామ మాజి ఉపసర్పంచ్ హన్మంతు బిఆర్ఎస్ పార్టీ నుంచి మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ నమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్రెడ్డి, జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, జిల్లా నాయకురాలు హైమారెడ్డి, మాజీ అధ్యక్షుడు నందాల శ్రీనివాస్, కార్యదర్శి మల్లెపల్లి నాగరాజు, విజయలక్ష్మి, వెంకటేష్నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: బీఆర్ఎస్వీ నేత ఆరోపణ



**నారాయణఖేడ్:** కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్వీ (భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం) ఓయూ నాయకుడు చింటూ నరేష్ విమర్శించారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చేముందు యువత కోసం 'రాజీవ్ యువ వికాస పథకం'ను ప్రారంభించి రూ.6 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం, నేడు ఆ మాటల్ని నిలబెట్టుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ పథకం కింద బ్యాంకుల ద్వారా రుణాలిచ్చి ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పినా, ఇప్పుడు సిబిల్ స్కోర్ ఆధారంగా మాత్రమే రుణాలు ఇస్తామని చెప్పి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ యువతను గందరగోళంలోకి నెట్టిందని ఆరోపించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, భృతి, విద్యార్థినులకు స్కూటీ వంటి హామీలు కూడా అమలవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే యువత ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు



**నారాయణఖేడ్, మే 7:** నాగలిగిద్ద మండలంలోని మోర్గి మోడల్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. బుధవారం రోజున పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ మీడియాతో మాట్లాడుతూ, పదవ తరగతిలో హిమబిందు 572 మార్కులతో (మొత్తం 600లో) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని తెలిపారు. ఫలితాలను అందించిన పాఠశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలను సాధించే దిశగా పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందన్నారు.

## ఆపరేషన్ సిందూర్ పై హర్షం

**అల్లాదుర్గం మే 07 (ప్రజాజ్యోతి) :** అల్లాదుర్గం.. ఉగ్రవాదుల ఏరవేతలో భాగంగా.. పాకిస్తాన్ భూభాగం పై నిన్న జరిపిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై భారతదేశ ఖ్యాతి ప్రపంచానికి చాటడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ జమ్ములోని పహల్గం లో అమాయకులైన పర్యాటకులను చంపడం క్షమించరానీ నేరమని, దేశ ప్రజలు, ప్రపంచం మొత్తం ఈ దాడిని ఖండించిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఇండియన్ ఆర్మీ సింధూర్ఆపరేషన్తో ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడం భారతదేశంతో పాటు ప్రపంచం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. ఉగ్రవాదులు ఏ మూలన ఉన్న తుద ముట్టించాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్లే ఇది సాధ్యమని . దేశ ప్రజల ఐక్యతే ఈ దేశానికి శ్రీరామరక్ష అని ప్రధాని మోడీతో దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.

## బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి కి ఆహ్వాన పత్రిక అందజేత

**శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 07:** శ్రీశ్రీశ్రీ 1 0 08, వైరాగ్య షికామని అవధూత గిరి మహారాజ్, బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి కలిసి మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో నూతనంగా నిర్మించిన దేవాలయాలలో జూన్ 5వ తేదీన జరిగే శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ శిరిడి సాయి బాబా,విగ్రహ ప్రతిష్టకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేసి చేసినట్లు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ బుధవారం నాడు మీడియాకు తెలిపారు.శ్రీ దత్తగిరి ఆశ్రమంలో శిక్షణ పొందుతున్న 70 మంది వేద విద్యార్థులతో కలిసి వస్తావని దిగ్విజయంగా కార్యక్రమాలను విజయవంతంగా జరుపుకుందామని తమను ఆశీర్వదించినట్లు శివకుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతోపాటు,శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్,కార్యవర్గ సభ్యులు శ్రీమతి లికిత,రాజేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు తప్పనిసరి



**కొల్చారం (ప్రజాజ్యోతి):** ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి అన్నారు. సంగాయిపేట, ఎనగండ్ల, కొంగోడు, తుక్కాపూర్, పైతర గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుంది.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ సంబంధించిన పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు.రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్ మరియు భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడికి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు అంబిక, రైతులు పాల్గొన్నారు.

## పాక్, బంగ్లాదేశీయులను దేశంనుంచి బహిష్కరించాలి





**-వట్పల్లి బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ కుమార్**

**అందోలు (ప్రజాజ్యోతి):** పాకిస్తాన్, బంగ్లాదేశీయులను దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల అధ్యక్షులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు మండల ఎమ్మార్వో మరియు ఎస్సై లకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల జరిగిన పెహల్గామ్ ఉగ్ర దాడులను ఖండిస్తూ మండల ఎమ్మార్వో ఎస్ఐలకు వినతి పత్రం అందజేసిన సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అక్రమంగా చొరబడి నివాసం ఉంటున్న పాకిస్తాన్ మరియు బంగ్లాదేశీయులను వెంటనే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వట్పల్లి మండలంలో కూడా సరైన గుర్తింపు పత్రాలు లేని అనుమానితులు తిరుగుతున్నారని, అలాంటి వారిపై తగు ఎంక్వయిరీ చేసి అక్రమ చొరబాటుదారులని గుర్తిస్తే వెంటనే దేశం నుంచి పంపించివేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పట్లోళ్ల అరవింద్ పటేల్, బీజేవైఎం జిల్లా ట్రెజర్ దత్తు రెడ్డి, మండల జిఎస్ యాదయ్య, వడ్ల ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు సంగమేశ్వర్, మండల నాయకులు ఆంజనేయులు, అజ్మద్దీన్, అటల్ జీ వాజ్పేయి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ కార్యాలయానికి వేసిన తాళం తొలిగించిన రెవెన్యూ అధికారులు

**సిర్గాపూర్ మే 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయ భవనానికి అద్దె రెండేళ్లుగా అద్దె బిల్లులు చెల్లించలేదని యజమాని నర్సమ్మ మంగళవారం తాళం వేసింది. వేసిన తాళాన్ని సిర్గాపూర్ రెవెన్యూ అధికారులు బుధవారం తొలిగించి కార్యాలయంలో విధులు నిర్వర్తించారు. ఈ విషయం పై కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పందించి త్వరలోనే పెండింగ్లో ఉన్న అద్దె బిల్లులు చెల్లిస్తామని చెప్పడంతో ఆఫీస్ తెరిచి యథావిధిగా విధుల్లో పాల్గొన్నామని డిప్యూటీ తహశీల్దార్ హేమంత్ తెలిపారు.

## ఉజలంపాడ్ లో ట్రాక్టర్ ట్రాలీ దొంగలించిన దుండగులు: ఎస్సై వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్ మే 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడ్ గ్రామ శివారులోని రూప్ల నాయక్ తండాకు చెందిన జాదవ్ పార్లల్ కు చెందిన ట్రాక్టర్ ట్రాలీని శనివారం సాయంత్రం 7గం" జొన్న చేనులో ట్రాలీనీ పెట్టి ఇంటికి వెళ్లి తిరిగి అదే రాత్రి 9 గంటలకు చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ ట్రాలీనీ దొంగలించ బడిందని చుట్టూ పక్కల వెతికినా దొరక లేదని దీని పై సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చెయ్యడం జరిగింది. ఎస్సై వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసి సీసీ పుటేజిని పరిశీలించి సీసీ పుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఎవరైన ట్రాక్టర్ ట్రాలీని గుర్తు పట్టిన, కనిపించిన వెంటనే సిర్గాపూర్ పోలీసు వారికి తెలియజేయ్యాలనీ ఎస్సై వెంకట్ రెడ్డి కోరారు.

## సిర్గాపూర్ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు

**సిర్గాపూర్ మే 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డిజిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు శివాజీ చౌక్ వద్ద కేక్ కట్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యాదవ్ రావ్ పాటిల్, సంగ్యం మాజీ సర్పంచ్ రవీందర్ పాటిల్, బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు నర్సు గౌడ్, బిఆర్ఎస్ కార్యకర్తలు వసీం, జబ్బర్, నారాయణ నాయక్, రైమాన్, లాలన్న, భూమయ్య, సంతోష్ రావు, కరీం తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో ఘనంగా రవీంద్ర నాథ్ ఠాగూర్ జయంతి, అల్లూరి వర్ధంతి

**తూప్రాన్, ప్రజాజ్యోతి, మే 7:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు విశ్వకవి రవీంద్ర నాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు తూప్రాన్ లోని శివ శివాని పంక్షన్ హాల్ లో బుధవారం ఉదయం ఠాగూర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ రవీంద్ర నాథ్ ఠాగూర్ 7 మే 1861 న జన్మించి%-% 7 ఆగస్టు 1941 వరకు జీవించి ఉన్నాడని అన్నారు. ఠాగూర్ బెంగాలీ బహుముఖ ప్రజ్ఞాశాలి, కవి, రచయిత, నాటక రచయిత, స్వరకర్త, తత్వవేత్త, సామాజిక సంస్కర్త మరియు బెంగాల్ పునరుజ్జీవనోద్యమ నాయకుడు అని అన్నారు. ఆయన 19వ శతాబ్దపు చివరి మరియు 20వ శతాబ్దపు ప్రారంభంలో సందర్భోచిత ఆధునిక వాదంతో బెంగాలీ సాహిత్యం మరియు సంగీతాన్ని అలాగే భారతీయ కళను పునర్నిర్మించారు అని తెలిపారు. గీతాంజలియొక్క "లోతైన సున్నితమైన, తాజా మరియు అందమైన" కవిత్వ రచయిత. 1913లో, ఠాగూర్ నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి యూరోపియన్ కాని వ్యక్తిగా, మరియు సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నారని అన్నారు. ఠాగూర్ కవితా గీతాలను ఆధ్యాత్మిక మరియు పాదరస వాదంగా చూశారన్నారు. ఆయన రాసిన సొగసైన గద్య భారత ఉప ఖండంలో విస్తృతంగా ప్రాచుర్యం పొందాయన్నారు. ఆయన రాయల్ ఆసియాటిక్ సొసైటీలోసభ్యుడు గా పని చేశాడని తెలిపారు. ఠాగూర్ను గురుదేవ్, కోబిగురు మరియు బిస్వోకోబి అనే సంజ్ఞామానం పిలుస్తారన్నారు. అనంతరం ఠాగూర్ యువసేన అధ్యక్షుడు చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ కలకత్తాకు చెందిన బెంగాలీ బ్రాహ్మణుడు ఠాగూర్ ఎనిమిదేళ్ల వయసులో కవిత్వం రాశాడన్నారు. పదహారేళ్ల వయసులో అతను తన మొదటి గణనీయమైన కవితలను విడుదల చేశాడన్నారు. తన మొదటి చిన్న కథలు, నాటకాలకు పట్టభద్రుడయ్యాడు. ఠాగూర్ మానవతావాది, సార్వత్రికవాది, అంతర్జాతీయవాది, జాతీయవాదం తో విశ్వకవిగా పేరు ప్రఖ్యాతులు సముపార్జించాడని అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యం కోసం పోరాడి అశువులు బాసిన యోధుడి వర్ధంతి సందర్భంగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, ఠాగూర్ యువసేన అధ్యక్షుడు చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గైనిభైటి భాస్కర్ గౌడ్, శివ, హుస్సేన్, నాగరాజు, మోటార్ మెకానిక్ రవి, వంగ భాస్కర్ రెడ్డి క్యాటరింగ్, సి.అర్.హానీష్ వర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**కల్వకుర్తి, మే 7 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలోని కోర్టు భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి కోరారు. కోర్టు ఆవరణలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నిధుల కోసం వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. వర్షాకాలంలో కోర్టు విధులకు ఆటంకంకలుగుతుందన్నారు. ముఖ్యంగా కోర్టులో అన్ని గదులు విధులు నిర్వహించడానికి అనుకూలంగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నాము, నిన్న జిల్లా జడ్జి ని కలవడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందించారు 4 కోర్టుల భవన సముదాయానికి కావలసిన పరిపాలన అనుముతలకు కృషి చేస్తారని మాట ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి త్వరగా స్పందించి మన కల్వకుర్తికి త్వరలో నూతన 4 కోర్టుల బిల్డింగ్ సాంక్షన్ చేస్తారని ఆశిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జయంత్ కుమార్, జనరల్ సెక్రెటరీ మల్లేష్, అమరేందర్, రాంగోపాల్, నాగరాజు, ప్రశాంత్, జంగయ్య, శ్రీకాంత్, సుభాష్, నరేష్, వెంకటయ్య, రమణ, లక్ష్మణ్ రాజు, ఉన్నారు.



## నిర్దేశించిన టార్గెట్లను గడువులోపు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే07:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ అమలుపై జిల్లాలోని ఎంపీడీఓ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎవరి పరిధిలో వారికి ఇచ్చిన టార్గెట్లను నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలన్నారు. టార్గెట్లను 100% పూర్తి చేయకున్నా కనీసం 75 శాతమైనా చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. మద్దూరు, కోస్గి, నర్వ, ఊట్కూర్, నారాయణపేట, మద్దూరు, మక్తల్ ,మాగనూరు, కృష్ణ మండలాల టార్గెట్లను అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాలకు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లా టార్గెట్ల పరంగా వెనుకబడి ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే సమీక్షా సమావేశంలో మళ్ళీ ఇదే తరహా అసంపూర్తి టార్గెట్ల వివరాలు ఉండరాదని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ మొగులప్ప, డీపీఎంలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.



# వేసవి లో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని




సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేంద్రి బోయి ఆదేశించారు.

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 7:** బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు ఎం.పి.డి.ఓ లు, ఎం.పి.ఓ లు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో మండలాల వారీగా త్రాగు నీటి సరఫరా పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో త్రాగు నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ఎక్కడైనా పైపు లైన్ లీకేజీలు, పైప్ లైన్ డ్యామేజ్ లను గుర్తించి వెంటనే రిపేర్ లు చేయాలని, ఆమె తెలిపారు సి.సి.కుంట మండలం లో 13 హ్యాబి టేషన్ లలో వనపర్తి జిల్లా రామన పాడు వాట్సప్ ద్వారా లీకేజి,తదితర కారణంగా గ్రిడ్ వాటర్ తక్కువగా వస్తుందని కలెక్టర్ దృష్టికి రాగా,త్రాగు నీటి సరఫరా మెరుగు పరచాలని మిషన్ భగీరథ గ్రిడ్డు అధికారులకు తెలిపారు. అడ్డాకుల మండలం లో బలీద్ పల్లి,కన్న నూర్ గ్రామం లో వనపర్తి వాట్సప్ ద్వారా సరిపడా త్రాగు నీరు సరఫరా కావడం లేదని తెలుపగా మే 15 లోగా త్రాగు నీటి సరఫరా మెరుగు పరచాలని అన్నారు. మిషన్ భగీరథ వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు లు గేట్ వాల్స్, పాత మోటార్ ఏమైనా రిపేర్లు వుంటే చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి నీటి కొరత లేకుండా నీరు అందేలా చూడాలని, మోటార్లు మరమ్మతు లు ఉన్న చోట నీటి కొరత లేకుండా ట్యాంకర్లు, బోర్వెల్, బావులు వంటివి ఏర్పాట్లు చేయాలని, తక్కువ సప్లై ఉంటే తగిన సప్లై చేయాలని, మే 15వ తేది లోగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిపేర్లు చేయాలని. ఏమైనా ప్రతిపాదనలు వుంటే పంపించాలని వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్లు రోజు వారి డ్యూటీతో పాటు ఎక్కడ త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని.



## వైభవంగా కన్యకాపరమేశ్వరి దేవి జన్మదినమహోత్సవం

**కల్వకుర్తి, మే 7( ప్రజా జ్యోతి):** వైశాఖ శుద్ధ దశమి రోజున బుధవారం వాసవి మాత జన్మదినోత్సవ వేడుకలు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి అభిషేకాలు, పూజలు, గీతా, వాసవి మాత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణము, అమ్మవారి పల్లకి సేవ, మహిళలచే సామూహిక కుంకుమార్చన, అమ్మవారి డోలరోహణం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు అనంతరం మంగళహారతి, తీర్థ ప్రసాదాలు బోజన ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ మండల సంఘం నాయకులు అనుబంధ సంఘాలు వాసవి క్లబ్, ఆవోప, మహిళా సంఘం నాయకురాలు,మహిళలలు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో రూ.8.50 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి

**అలంపూర్,మే,07 (ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను రెండు నెలలు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని కమిషనర్ చంద్రశేఖర రావు, ఏఇ మేఘనాథ్ గౌడ్ తెలిపారు. టియుఎఫ్ఐడిసి కింద మూడేళ్ల క్రితం అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం ఐదు కోట్ల రూపాయలు, సెంటర్ లైటింగ్ డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ3.50 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించిన మధ్యలోనే ఆగిపోయాయి. ఇటీవలనే పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు చేపట్టారు. పోస్ట్ ఆఫీస్ కార్యాలయం నుండి ఆస్పటల్ రోడ్డు వరకు సిసి రోడ్డు పనులు, గాంధీ చౌక్ నుండి రైతు సంఘం కార్యాలయం వరకు సెంటర్ లైటింగ్ డబుల్ రోడ్డు పనులు తిరిగి ప్రారంభించారు. ఈ విషయంపై వారు మాట్లాడుతూ సెంటర్ లైటింగ్ పనులు 40 శాతం పూర్తి అయిందని, ఇందులో 76 లక్షల రూపాయలు బిల్లులు వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని 10 వార్డుల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కోసం ప్రతి వార్డుకు 50 లక్షలు చొప్పున 5 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఇందులో 60 శాతం పనులు పూర్తి కాగా రూ. 2.40 కోట్ల బిల్లులు అయినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశం ప్రకారం త్వరలోనే అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని కమిషనర్ చంద్రశేఖర రావు ఏఈ మేఘనాథ్ గౌడ్ తెలిపారు. పనులు నాణ్యవంతంగా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న03 ట్రాక్టర్ల పట్టివేత:కోస్గి ఎస్సై బాలరాజు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే07:కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 03 ట్రాక్టర్ల ను ముదిరెడ్డిపల్లి వాగు వద్ద టాస్క్ ఫోర్స్, కోస్గి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి పట్టుబడిన వారి వివరాలు

1)ఓనర్... కురువ మల్లేష్

డ్రైవర్ కృష్ణ, దోమ మండల్, గుండుడల.

2) ఓనర్ మరియు డ్రైవర్ మల్లేష్, గండిడ్.



3) ఓనర్ రవీందర్ రెడ్డి, గండిడ్ మరియు డ్రైవర్ వెంకటేష్.

డ్రైవర్ మరియు ఓనర్ లపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ బాలరాజు తెలిపారు.కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అలంపూర్,మే,07(ప్రజా జ్యోతి) :** రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ట్రైనింగ్ ఎస్సై ఎన్.కుమార్ బుధవారం ప్రజలకు సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం ముందు స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ ఎస్సై మాట్లాడుతూ ఎవరు ఫోన్ చేసి అడిగినా మీ ఓటీపీలను, మీ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని తెలుపవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో గాని కంప్లైంట్ చేయవలెనని ఎస్సై ఎన్.కుమార్ తెలిపారు. అంతేగాకుండా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి నడపవద్దని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలంపూర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా వాహనాలు నడిపిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





## ఆలయాలు దర్శించుకున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**అలంపూర్,మే,07(ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుమంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి, స్వామివారి ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరి వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

నాగర్ కర్నూల్, మే 07 ప్రజా జ్యోతి : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం వాసవిక్లబ్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం,సామూ హిక కుంకుమార్చన,మహా పుష్పార్చన మహా మంగళహారతి,మహానీరాజనం కార్యక్రమాలు నిర్వహించి తదుపరి తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సాయికృష్ణ,వనితా క్లబ్ అధ్యక్షురాలు అర్థం లలిత,చార్టర్ ప్రెసిడెంట్ వాస రమేష్,గవర్నర్ రాధాకృష్ణ,పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీదేవి,హేమా రాణి, శ్రీలక్ష్మి,లక్ష్మణ్,శేఖర్,యాదయ్య,పాస్ట్ ప్రెసిడెంట్ రమణ,హకీమ్ కిషోర్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ఈనెల 9న ఉచిత రక్తదాన శిబిరం

**-మెడికల్ సూపరెంటెంట్ డాక్టర్ ఆర్.రఘు**

నాగర్ కర్నూల్, మే 07 ప్రజా జ్యోతి : అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 9న శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపరెంటెంట్ ఆర్.రఘు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో ఉత్సవంతులు యువత రక్తదానం చేసి మరొకరికి ఆపద సమయంలో రక్తం అందించి ప్రాణాన్ని నిలుపుటకు తోడ్పాటు కావాలని కోరారు. రక్తం అందించిన వారికి ఉచితంగా అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు కార్డు,సర్టిఫికెట్ అందజేస్తామని అన్నారు.భవిష్యత్తులో వారికి లేదా వారు సూచించిన రోగులకు రక్తదాన గుర్తింపుకార్డు ద్వారా ఉచితంగా రక్తం అందజేస్తామని అన్నారు.రక్త పరీక్ష రిపోర్ట్ వివరాలు గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.ప్రతి ఆరోగ్యవంతుడు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. దాతలు అందించిన రక్తాన్ని ఆసుపత్రిలో కాన్పు వచ్చిన గర్భిణీలకు,ఇతర ఆపరేషన్ సమయంలో అవసరమైన రోగులకు ఉచితంగా అందజేస్తామని అన్నారు.మరిన్ని వివరాలకు బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ ఏ.రోహిత్ సెల్ 9160120821,ఆస్పత్రి హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి సెల్ 9014932408 లలో సంప్రదించాలని అన్నారు.



## భూ సమస్యలున్న ప్రతి ఒక్క రైతు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 7: భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం కానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మూసా పేట్ మండలం పైలెట్ ప్రాజెక్ట్ గా పొల్కం పల్లి, సంకల్మద్ది గ్రామాల్లో రైతు వేదికలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు, ప్రజలకు భూ సమస్యలు సత్వర పరిష్కారం జరుగుతుందని అన్నారు జిల్లాలో భూభారతి నూతన చట్టం గ్రామసభలు దరఖాస్తుల స్వీకరణ లో పైలెట్ ప్రాజెక్టుగా మండలం ఎంపిక అయినందున ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్ నమోదు చేసి వారికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు సాగుతున్నామని, ఈ అవకాశాన్ని రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ దరఖాస్తులను సమర్పించడం జరుగుతుందని అన్నారు. పూర్తిగా ఉచిత దరఖాస్తుల నమోదు ప్రక్రియ, ఆన్లైన్ వివరాలను యంత్రాంగమే సిద్ధం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తెలిపిన సూచనల ప్రకారం గ్రామ రెవెన్యూ సభలను చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేసవి తీవ్రత నేపథ్యంలో కావాల్సిన త్రాగునీరు, టెంట్, చైర్స్ తదితర సౌకర్యాలను కల్పించామని తెలిపారు.

## జిల్లాలోని మరో 9 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్




నాగర్ కర్నూల్, మే 07 ప్రజా జ్యోతి : నాగర్ కర్నూల్ జిల్లాలో మరో 9 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను (కేజీబీవీ)ను ఇంటర్ ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లాలో గతేడాది వరకు 11 కేజీబీవీల్లో ఇంటర్మీడియట్ తరగతులు కొనసాగగా ఈ విద్యా సంవత్సరం నుంచి 9 కేజీబీవీలనూ అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ తరగతులను రానున్న విద్యా సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించి నున్నారు.జిల్లాలోని 20 కేజీబీవీల్లో 5,740 మంది బాలికలు చదువుకుంటుండగా వారికి ప్రభుత్వం అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ నాణ్యమైన విద్య ను అందిస్తున్నది.బాలికలకు భద్రతతో పాటు మంచి విద్య అందుతుండడంతో కేజీబీవీలలో తమ పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా లోని నాగర్ కర్నూల్, తిమ్మాజీపేట, బిజినపల్లి,తాడూరు, తెలకపల్లి, పెద్ద కొత్తపల్లి, కొల్లాపూర్, పెంట్లవెల్లి, కోడేర్, కల్వకుర్తి, వెల్దండ, ఊరుకొండ,చారకొండ, వంగూర్, ఉప్పునుంతల, అచ్చంపేట, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, పదరా మండలాల్లో కేజీబీవీలు ఉన్నాయి.జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 కేజీబీవీల్లో 5,740 బాలికలు చదువుతున్నారు. కేజీబీవీలలో బాలికా విద్యను ప్రోత్సహించడానికి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.వీటిలో ఆరో తరగతి నుంచి విద్యార్థినులను చేర్చుకుంటారు.10వ తరగతి వరకు 200 మందికి,ఇంటర్ వరకు 360 మందికి ప్రవేశాలు కల్పిస్తారు.అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు.ఉచిత విద్యతో పాటు బాలికలకు ఏడాదిలో రెండు జతల యూనిఫాం,నోట్ బుక్స్ పాఠ్య పుస్తకాలు,బెడ్‌షీట్లు,దుప్పట్లు,కాస్మోటిక్స్ చార్జీలను ఉచితంగా అందజేస్తున్నారు.ప్రతిరోజూ బాలికలకు పోషకాహారం అందిస్తున్నారు.వారానికి నాలుగు సార్లు గుడ్లు,నెలలో రెండు రోజులు మటన్,నాలుగు సార్లు చికెన్ అందిస్తున్నారు. పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి విద్యార్థినులకు మినరల్ వాటర్‌ను సరఫరా చేస్తున్నారు.చలికాలంలో స్నానాలు చేయడానికి వేడినీళ్లు అందించాలనే ఉద్దేశంతో వాటర్‌హీటర్లు ఏర్పాటు చేశారు.బాలికలకు విద్యతో పాటు చేతి వృత్తులలో ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. -11 ఇంటర్ కేజీబీవీలలో ఇంటర్ తరగతులు:

ఇప్పటివరకు జిల్లాలోని 11 కేజీబీవీలలో ఇంటర్ తరగతులను కొనసాగిస్తున్నారు.నాగర్ కర్నూల్లో ఎంపీసీ/ బైపిసి,బీజీనపల్లి ఎంపీహెచ్డబ్ల్యు/సిఈసి తెల్కపల్లి లో సీఈసీ/ ఎంపిహెచ్డబ్ల్యు,కల్వకుర్తిలో సీఈసీ/ ఎం పి హెచ్ డబ్ల్యు,బల్మూర్ లో సీఈసీ/ ఎంపిహెచ్డబ్ల్యు,లింగాల లో ఎంపీసీ/ బైపిసి, కొల్లాపూర్ లో ఎంపీసీ /బైపిసి,వెల్దండ ఎంపీసీ /బైపిసి,చారకొండ లో ఎంపీసీ/ బైపీసీ,పెంట్లవెల్లిలో ఎంపీసీ/ బైపిసి రాయాల్ గండి అమ్రాబాద్ ఎంపీసీ/బైపీసీ కోర్సులు కొనసాగుతున్నాయి. మండలాల్లోని కేజీబీవీలు ఇంటర్ వరకు ఉండగా రానున్న నూతన విద్యా సంవత్సరం నుంచి అచ్చంపేట లో ఎం పి హెచ్ డబ్ల్యు/ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్స్,కోడేరు లో కంప్యూటర్ సైన్స్/ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్,పదరాలో సీఈసీ/ అకౌంటింగ్,పెద్దకొత్తపల్లి లో కంప్యూటర్ సైన్స్/ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్స్/ఎం పి హెచ్ డబ్ల్యు, తాడూరులో సీఈసీ/ఎంపీహెచ్డబ్ల్యు,తిమ్మాజీపేట లో సీఈసీ/ఏ ఒపీహెచ్డబ్ల్యు,ఉప్పునుంతల సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యు,ఊరుకొండలో ఎం పి హెచ్ డబ్ల్యు/ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్,వంగూరు లో సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యు లు కొనసాగుతున్నాయి.వివిధ మండలాల్లోని 9 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేసిన కేజీబీవీలో 2025-26 నూతన విద్యా సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం ఇంటర్ తరగతులను ప్రారంభించనున్నారు. 7 కేజీబీవీలలో ఎంపీసీ,బైపీసీ కోర్సులు ఉండగా కొన్నిచోట్ల సీఈసీ,ఎంపీహెచ్డబ్ల్యూ కోర్సులు అందుబాటులో ఉండగా,నాలుగు కేజీబీవీలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తరగతులను,పదర కే.జీ.బీ.వీ లో అకౌంటింగ్ విద్యా తరగతులను నిర్వహించనున్నారు.నల్లమల్ల ప్రాంతంలోని బాలికలు అకౌంటింగ్ విద్యలో కొనసాగితే చార్టెడ్ అకౌంట్,బ్యాంకింగ్ రంగంలో రాణించేందుకు అవకాశాలు మెరుగుపడతాయి.కే జీ బీ వీ లలో బాలికలకు మంచి విద్యతో పాటు భద్రత కూడా ఉంటుండడంతో తల్లిదండ్రులు చేర్పించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. -బాలికలు ఆత్మస్థైర్యంతో రాణించేలా శిక్షణా తరగతులు:- కేజీబీవీల్లో విద్యార్థినులకు చదువుతోపాటు భోజనం,ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఇంటర్ పూర్తికాగానే విద్యార్థినులు ఎంసెట్,నీట్, టిటిసి,డిఎడ్,లాసెట్ రాసేలా ప్రోత్సహిస్తూ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని,వృత్తి విద్యా కోర్సులతోపాటు కుట్లు,అల్లికలు,కరాటే వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వడంతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సులభంగా ఎదుర్కొనేలా పలు కార్యక్రమాల ద్వారా తీర్చిదిద్దుతున్నామని జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని ఇటికెల శోభారాణి తెలిపారు

పేదరికంతో అర్ధాంతరంగా బడులకు దూరమైన వారు, తల్లిదండ్రులు కోల్పోయిన బాలికలకు ఉచిత విద్యాభ్యాసం కోసం ఏర్పాటు చేసిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) బాలికకు బాసటగా నిలుస్తున్నాయని విద్యతోపాటు భోజనం,వసతి సౌకర్యాలను సమకూరుస్తుండటంతో గ్రామీణ ప్రాంత బాలికలు మొగ్గుచూపుతున్నారని 2005 లో ఏర్పాటు చేసిన వాటికి మొదట్లో ఆదరణ తక్కువే ఉన్నా ఇప్పుడు ప్రవేశాలకు పోటీ పెరిగిందని,6-10వ తరగతి వరకు మొదట్లో వాటిల్లో బోధించగా, 2018లో పలు కేజీబీవీల్లో ఇంటర్ విద్య ప్రవేశం జరిగిందని,కొన్నింటికే పరిమితమైన ఇంటర్ విద్యను మిగిలిన అన్నింట్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని,ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఇంటర్ తరగతులకు అవసరమైన చర్యలు తీసుకుంటామని డి ఈ ఓ తెలిపారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతోత్సవం

**కొడంగల్ మే 7 ప్రజా జ్యోతి న్యూస్:** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాన్ని ఆర్యవైశ్యులు తమ కుల దైవ మైన మాత జయంతోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు . శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు . నగరేశ్వర దేవాలయంలో మొదటగా శివునికి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కుంకుమార్చన, అష్టోత్తరం , అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నవితరణ గావించారు . కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్తా , కొత్త ఎల్లయ్య గుప్తా , ఈశ్వరయ్య గుప్తా , చిటిరి నారాయణ గుప్తా , అన్నారం రామానంద్ గుప్తా , ఆకుల ప్రవీణ్ గుప్తా , అన్నారం మురళి గుప్తా , కుక్కల చందు గుప్తా , తో పాటు ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పరిగి, మే 07 : (ప్రజాజ్యోతి) :** ఆసుపత్రి నుండి తిరిగి తమ గ్రామానికి వస్తున్న క్రమంలో డిసియం ఢీకొని యువకుడు మృతి చెందగా మరోక మహిళ కు తీవ్ర గాయాలైన ఘటన బుధవారం పరిగి మండలం చిట్యంపల్లి గేటు సమీపంలో జరిగింది. రంగారెడ్డి జిల్లా కొందుర్గు గ్రామానికి చెందిన బోయ మల్లమ్మ బుధవారం తన పెద్ద కొడుకైన భాను తో (20) సహ్ హొండా స్కూటర్ పై పరిగి దవాఖాన కు వచ్చి తిరిగి తమ గ్రామానికి వెళ్లుతుండగా అందాజ ఉదయం 10 గంటల ప్రాంతంలో చిట్యాల గేటు దగ్గర షాద్ నగర్ వైపు నుండి వస్తున్న డిసియం వాహనం డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ భాను నడుపుతున్న స్కూటర్ కు ఢీ కొట్టడంతో భాను తలకు తీవ్రమైన రక్తపు గాయం కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందగా బోయ మల్లమ్మ కు నడుముకు చేతులకు మూగ దెబ్బలు అయ్యాయి. తన కొడుకును డిసియం వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగముగా నడపి ఢీ కొట్టడంతో మృతి చెందాడని, తనకు గాయాలు అయ్యాయని పరిగి పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## అధికారం దిశగా అడుగులు వేయిస్తా

-భాజపా నూతన అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్

బొంరాస్ పెట్ మే 7 ప్రజా జ్యోతి: క్షేత్ర స్థాయిలో భాజాపా పార్టీని మరింత బలోపేతం చేస్తూ మండలం లో అధికారమే లక్ష్యంగా సమన్వయం తో సమిష్టి కృషి తో పార్టీని అడుగులు వేయిస్తానని ఆ పార్టీ నూతన అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్ అన్నారు.బుధవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి మరియు సంక్షేమమే ధ్యేయంగా దేశ వ్యాప్తంగా పీఎం మోది నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం 740 పథకాలను అమలు చేస్తున్న దని ఆయన తెలియజేశారు.కానీ క్షేత్ర స్థాయిలో ప్రచార లోపం వల్ల ఆ పథకాలు సరైన ప్రాచుర్యం పొంద లేవని తెలిపారు.ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్, ముద్ర యోజన, అటల్ పెన్షన్ యోజన, భేటీ పడావో భేటీ బచావో ఇలాంటి కొన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే క్షేత్ర స్థాయిలో ప్రాచుర్యం పొందాయని ఆయన అన్నారు.అలాగే మిగతా పథకాల ప్రాచుర్యం కై క్షేత్ర స్థాయిలో సమిష్టిగా విస్తృత ప్రచారం చేపట్టి అధికార దిశగా భాజపాను అడుగులు వేయిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# కోట్లాదిమంది దళిత, గిరిజన,బహుజనుల ధైర్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




అంబేద్కర్ సన్మార్గాన్ని చూపించారని, అట్టి దారిలో నడిచి మనం ఉన్నత స్థానాలను అందుకోవాలని స్పీకర్ సూచించారు. పూరి గుడిసెలో, దళిత వాడలలో, గిరిజన గూడేలలో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నరంటే అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రం అన్నారు. నేను శాసనసభ స్పీకర్ అయింది అంటే అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల బిక్షనే అన్నారు. అసమానతలు, అస్పృశ్యత సంకెళ్లను చేదించి భారతదేశమే కాదు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన గొప్ప మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని స్పీకర్ కొనియాడారు. అంబెద్కర్ ఎవరెస్టు శిఖరం లాంటి మేరు నగధీరుడని, అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ అన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడని స్పీకర్ అన్నారు. అంబెద్కర్ వ్యక్తి గా కాదు ఒక శక్తిగా మనందరి శరీరాలలో ప్రవహిస్తున్నారని ఆయన అన్నారు. భూ ప్రపంచం ఉన్నంత వరకు అంబెద్కర్ పేరు ఉంటుందని, ఈరోజు ఢిల్లీ నుండి గల్లీ వరకు పార్లమెంట్ నుండి గ్రామ పంచాయతీ ల వరకు ప్రజాస్వామ్య పద్దతిలో పరిపాలన సజావుగా జరుగుతున్నది అంటే దానికి కారణం అంబెద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగమేనని ఆయన అన్నారు. అంబెద్కర్ ఒక కులానికో, మతానికో సంబంధించిన వారు కాదని వారు ఈ దేశ ప్రజల ఆస్తి అని స్పీకర్ తెలిపారు. తెలంగాణ గడ్డపై ప్రజాప్రభుత్వం ఉన్నంత కాలం దళిత, గిరిజన, బహుజన వర్గాలకు ఏ లోటూ ఉండదని, అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన సాగుతుందని అన్నారు. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, ఎస్సీ ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ లో 40 వేల 232 కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. దళిత, గిరిజన, బీసీ బిడ్డలకు సంబంధించిన సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మొటిక్, 40 శాతం మెస్ చార్జీలను పెంచిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనితో పేద దళిత, గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో, బాబా సాహెబ్ అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్లతో మనం ఎలా లబ్ధి పొందుతున్నామో భవిష్యత్తు తరాలకు కూడా తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పీకర్ తెలిపారు. అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో నేటి యువత తమ జీవిత లక్ష్యాలను సాదించి ఉన్నత స్థానాలకు ఎదగాలని స్పీకర్ ఆకాంక్షించారు. అంబేద్కర్ ఈ దేశ దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు ఒక కాగడా లాగా వెలుగును పంచుతున్నారని, ఆ వెలుగులో మనం విజయం అనే గమ్యాన్ని అందుకోవాలని అప్పుడే అంబేద్కర్ నిజమైన నివాళులర్పించిన వారమవుతామని స్పీకర్ పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూలి ... దేశానికి దిక్సూచి చూపిన మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అన్ని రంగాల్లో ప్రావిణ్యం కలిగి ఉండడం వల్లనే దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ రచనకు ఆయన సేవలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ ను యువత స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మహనీయుల విగ్రహాలను స్థాపించుకుంటున్నామంటే వారి యొక్క త్యాగం, సేవలను ముందు తరాలు తెలుసుకునేందుకు అని ఆయన అన్నారు. మహనీయుల కన్న కలలను నిజం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ... సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు తన జీవితకాలం పోరాడిన మహా వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ వారసులుగా తమ జీవిత శైలిని మార్చుకుంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు బాగుండాలనే వారి ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఏపూరి సోమన్న బృందం ఆలపించిన సామాజిక స్పృహ, ఓటు హక్కు, అక్షరమే ఆయుధంగా మలుచుకొని ఆశయ సాధనకు ముందుకు వెళ్లాలి అనే పాటలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్, ఆర్థిక కమిటీ సభ్యులు రమేష్ మహారాజ్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టీఏ మెంబర్ జాఫర్, దిశ కమిటీ సభ్యులు వడ్ల నందు, విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు, స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

కొంగాల గ్రామంలో 57 మందికి, వాజేడునాగారం గ్రామంలో 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని, గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని, రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని,